మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

ఉద్యోగ వినతుల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ

హైదరాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు, ఆయా సంఘాల ప్రతినిధుల వినతులను పరిశీలించి, పరిష్కరించేందుకు ప్రభుత్వం త్రిసభ్య కమిటీని నియమించింది. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి నేతృత్వంలో రిటైర్డ్ ప్రొఫెసర్ కోదండరామ్, ఐఏఎస్ అధికారి దివ్యలను సభ్యులుగా నియమించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఆమోదం తెలిపారు. ఈ నెల 10న ముఖ్యమంత్రి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పలు వినతులను అందజేశాయి.

కులగణన సర్వేకు 150 కోట్లు

హైదరాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కులగణన (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాలు) నిర్వహణకు రూ.150 కోట్లను మంజూరు చేస్తూ, శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కులగణన సర్వే కోసం రూ.150 కోట్ల అంచనాతో రాష్ట్ర బీసీ కమిషన్ చేసిన ప్రతిపాదనలను మంత్రిమండలి ఆమోదం మేరకు ప్రభుత్వ బడ్జెట్‌లో పొందుపర్చింది. ఆ మేరకు తాజాగా నిధులను విడుదల చేసింది. అయితే సర్వేను ఏ పద్ధతిలో, ఏవిధంగా నిర్వహించాలనే మార్గదర్శకాలను మాత్రం ప్రభుత్వం విడుదల చేయలేదు.

ఎస్సీఈఆర్టీలో మళ్లీ డిప్యూటేషన్లు

హైదరాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర విద్యా శిక్షణ, పరిశోధన మండలి (ఎస్సీఈఆర్టీ)ని మళ్లీ డిప్యూటేషన్లతో నింపుతున్నారు. ఆన్‌డ్యూటీ పేరిట పాఠశాలల్లో పనిచేయాల్సిన 28 మంది టీచర్లను ఎస్సీఈఆర్టీకి బదిలీ చేశారు. ఇటీవలే ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారు. వీరిలో హైదరాబాద్ జిల్లాకు చెందిన ఐదుగురు టీచర్లున్నారు. వీరిని రెండేండ్ల కాలానికి డిప్యూటేషన్‌పై ఎస్సీఈఆర్టీకి బదిలీ చేస్తూ జిల్లా డీఈవో రోహిణి ఉత్తర్వులిచ్చారు.

గ్రేడ్-1 ఉద్యోగోన్నతులు గ్రేడ్-2 పండితులకే

- హైకోర్టు కీలక తీర్పు
- ఉపాధ్యాయ సంఘాల హర్షం
- 10,454 మంది భాషాపండితులకు గ్రేడ్ -1 పదోన్నతులు
- తక్షణమే పదోన్నతులు కల్పించాలని నేతల డిమాండ్

హైదరాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ): భాషాపండితుల 30 ఏండ్ల ఎదురుచూపులకు తెరదించుతూ హైకోర్టు శుక్రవారం కీలక తీర్పు ఇచ్చింది. గ్రేడ్ -1 భాషాపండితుల పదోన్నతులను గ్రేడ్ -2 భాషాపండితులకే కేటాయించాలని తీర్పును వెలువరించింది. దీంతో గ్రేడ్ -1 పోస్టులు ఇక నుంచి భాషాశిక్షణ పూర్తిచేసిన గ్రేడ్ -2 భాషాపండితులకే దక్కుతాయి. ఈ తీర్పును అమలుచేస్తే రాష్ట్రంలోని 10,454 భాషాపండితులకు గ్రేడ్ -1 పదోన్నతులు దక్కుతాయి. ఈ తీర్పుపట్ల ఉపాధ్యాయ పండిత పరిషత్తు సహా పలు సంఘాలు హర్షం వ్యక్తంచేశాయి. ప్రభుత్వం, విద్యాశాఖ చొరవ తీసుకొని తక్షణమే గ్రేడ్ -1 పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశాయి. వివరాల్లోకెళ్తే.. ప్రభుత్వ పాఠశాలలతో పాటు, స్థానిక సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు పాఠశాల్లో గ్రేడ్ -2 భాషాపండితులు పనిచేస్తున్నారు. వీరంతా తెలుగు, హిందీ, ఉర్దూ భాషల్లో విద్వాన్, విశారద, భూషణ్, ప్రవీణ, బ్యాచిలర్ ఆఫ్ ఓరియంటల్ తెలుగు వంటి కోర్సులు, హెచ్‌పీటీ, టీపీటీ కోర్సులు పూర్తిచేసి గ్రేడ్ -2 భాషాపండితులుగా నియమితులయ్యారు. వీరు స్కూల్ అసిస్టెంట్ హోదా లేకుండానే ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. కానీ గ్రేడ్ -1 భాషాపండితులుగా పదోన్నతి పొందే క్రమంలో వీరికి సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ) పోటీగా వస్తున్నారు. బీఈడీలో తెలుగును ఒక మెథడ్‌గా చదివి, ఎంఏ తెలుగు పూర్తిచేసిన ఎస్జీటీలు గ్రేడ్ - 1పదోన్నతులు పొందుతున్నారు. దీంతో తమకు పదోన్నతులు లభించడం లేదని, 90శాతం పదోన్నతులను ఎస్టీజీలే దక్కించుకొంటున్నారని భాషాపండితులు పేర్కొంటున్నారు. గ్రేడ్ -1 పదోన్నతులు తమకే కల్పించాలని కోరుతున్నారు.

న్యాయం చేసిన కేసీఆర్

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా భాషాపండితులను అప్‌గ్రేడ్‌చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, 2017, 2019 రెండు విడతల్లో మొత్తం 8,630 మంది పండిట్లను అప్‌గ్రేడ్ చేసి స్కూల్ అసిస్టెంట్ హోదా కల్పించారు. 2017లో జీవో -17, 18ల ద్వారా 2,487 మంది గ్రేడ్ -2 భాషాపండితులను అప్‌గ్రేడ్ చేసిన ప్రభుత్వం, తర్వాత, 2019లో జీవో -15 ద్వారా 6,143 మంది పండిట్లను అప్‌గ్రేడ్ చేసింది. పండిట్లను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయడం నిబంధనలకు విరుద్ధమని అభ్యంతరం వ్యక్తంచేస్తూ సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ) కోర్టునాశ్రయించారు. ఆ తర్వాత కేసీఆర్ ప్రభుత్వం పాత జీవోలను సవరించి, ప్రత్యేకంగా జీవోలు జారీ చేసింది. ఈ జీవోలను వ్యతిరేకిస్తూ మళ్లీ ఎస్జీటీలు కోర్టును ఆశ్రయించడంతో భాషాపండితులతో పాటు, ఎస్టీజీలకు పదోన్నతులు కల్పించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పునిచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ భాషాపండితులు హైకోర్టు డివిజన్ బెంచ్‌కెళ్లగా, సింగిల్ బెంచ్ తీర్పును కొట్టివేస్తూ భాషాపండితులకే పదోన్నతులు కల్పించాలని డివిజన్ బెంచ్ శుక్రవారం కీలక తీర్పునిచ్చింది.

భాషాపండితులకు న్యాయం జరిగింది

అన్ని రకాల అర్హతలున్నా మేం ఎన్నో ఏండ్లుగా పదోన్నతులకు నోచుకోలేకపోయాం. మా కండ్ల ముందే ఇతరులు పదోన్నతులు పొందుతున్నా.. మాలో చాలామంది అన్యాయానికి గురయ్యారు. గ్రేడ్ -2 భాషాపండితులుగానే ఉద్యోగంలోకి వచ్చి, అదే పోస్టుల్లో రిటైర్మెంట్ అయినవాళ్లు ఎంతో మంది ఉన్నారు. తక్కువ హోదాలో, తక్కువ జీతానికి వెట్టిచాకిరి గురయ్యాం. ఈ కేసులో డివిజన్ బెంచ్‌లో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన న్యాయవాదులకు ధన్యవాదాలు. విద్యాశాఖ ఈ తీర్పును అమలుచేసి, వెంటనే భాషాపండితులకు గ్రేడ్ -1 పదోన్నతులు కల్పించాలి.

– గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ, ఆర్‌యూపీపీ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

త్వరగా పదోన్నతులు కల్పించాలి

అపార బోధనానుభవం ఉన్న గ్రేడ్ -2 భాషాపండితులకు పదోన్నతులు దక్కలేదు. భాషాపండితులు కాని వారు కూడా పాఠాలు బోధించడంతో విద్యార్థులు నష్టపోయిన సందర్భాలున్నాయి. కొంతమంది మాకు న్యాయంగా దక్కాల్సిన వాటిని అడ్డుకొన్నారు. మేం కోర్టునాశ్రయించడంతో మాకిప్పుడు న్యాయం జరిగింది. ఎట్టకేలకు హైకోర్టు చరిత్రాత్మక తీర్పునివ్వడం శుభసూచకం. విద్యాశాఖ వీలైనంత త్వరగా పదోన్నతులు కల్పించాలి.

– నీ జగదీశ్, ఆర్‌యూపీపీ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు

హైదరాబాద్‌లో మోదీ రోడ్‌షో

- నేడు నాగర్‌కర్నూల్‌లో బహిరంగ సభ

హైదరాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ): ప్రధాని మోదీ శుక్రవారం సాయంత్రం మల్కాజిగిరిలో రోడ్‌షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్ వరకు ఆయన గంటపాటు రోడ్‌షో చేపట్టారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఈటల వెంట ఉన్నారు. అనంతరం రాజ్‌భవన్‌కు చేరుకున్న మోదీ అక్కడే రాత్రి బస చేశారు. శనివారం నాగర్‌కర్నూల్‌కు వెళ్లనున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొల్లాపూర్ చౌరస్తాలో జరిగే విజయ సంకల్ప సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించనున్నారు. ఉదయం 11 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి బయలుదేరి నాగర్‌కర్నూల్‌కు చేరుకొని ఉదయం 11:45 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు బహిరంగ సభలో పీఎం ప్రసంగించనున్నారు. అనంతరం ఒంటిగంటకు అక్కడి నుంచి కర్ణాటకలోని గుల్బర్గాకు వెళ్లనున్నారు.

టార్గెట్ ఎమ్మెల్యే పల్లా!

- అన్ని రకాలుగా దెబ్బ తీసేందుకు రేవంత్ సర్కార్ ప్రయత్నాలు
- తమ్ముడు పల్లా కృష్ణ సంస్థలో తనిఖీలు

హైదరాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని రేవంత్‌రెడ్డి సర్కార్ టార్గెట్ చేసిందా? కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలను ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ ఎండగడుతుండమే ఇందుకు కారణమా? వరుసగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఇలాంటి అనుమానాలే కలుగుతున్నాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా మారిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని దెబ్బ తీసేందుకు పలు విధాలుగా ప్రయత్నిస్తున్నదనే విమర్శలు ఇప్పటికే ఉన్నాయి. పల్లాతోపాటు ఆయన కుటుంబసభ్యులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలు, వ్యాపారాలను దెబ్బతీయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ సర్కార్ వివిధ శాఖలను ప్రయోగిస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఏమీ లేకపోయినా, ఏమీ దొరక్కపోయినా దాడుల మీద దాడులు కొనసాగుతుండటం గమనార్హం. తాజాగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి సోదరుడు పల్లా కృష్ణకు చెందిన ఉప్పల్‌లోని రీడర్స్‌స్టోర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో గురువారం రాత్రి నుంచి కమర్షియల్ ట్యాక్స్ అధికారులు తనిఖీలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకే తనిఖీలు చేస్తున్నట్టు కమర్షియల్ ట్యాక్స్ అధికారులు ప్రకటించారు. రెండు రోజుల పాటు సోదాలు, తనిఖీలు చేసిన అధికారులు ఏమీ తేల్చలేకపోయారు. పల్లాను ఇబ్బంది పెట్టడం ఇదేమీ కొత్తకాదు. తొలుత పల్లాకు చెందిన విద్యాసంస్థలపై ప్రభుత్వం గురిపెట్టింది. ఉన్నతాధికారులను సమీక్షకు పిలిచి ప్రైవేట్‌వర్సిటీల్లో రిజర్వేషన్లు ఎందుకు అమలుచేయడం లేదని ప్రశ్నించింది. దేశంలో ఒక్క ఉత్తరప్రదేశ్‌లో తప్ప ఎక్కడా రిజర్వేషన్లు అమలు చేయడం లేదని, అక్కడ ప్రత్యేకంగా చట్టం చేశారన్న విషయాన్ని తెలుసుకొని ఈ విషయంలో పల్లాను ఏమీ చేయలేకపోయింది. ఆ తర్వాత భూకబ్జాలంటూ తమ పార్టీకి చెందిన తీన్మార్ మల్లన్నతో ఫిర్యాదు చేయించారు. గత నాలుగేండ్లుగా తీన్మార్ మల్లన్న ఇవే ఆరోపణలు చేయడం తప్ప ఒక్కటి కూడా నిరూపించలేకపోయారు. ఆ తర్వాత కుటుంబసభ్యులను లాగారు. విద్యుత్తు సంస్థల్లో అక్రమ నియామకాలంటూ తప్పుడు ప్రచారం చేశారు. తీరా వాస్తవాలు వెల్లడించాక నాలుక్కరుచుకున్నారు. ఇప్పుడు తాజాగా పల్లా కృష్ణకు చెందిన రీడర్స్‌స్టోర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌పై కమర్షియల్ ట్యాక్స్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో కూడా ఏమీ తేల్చలేకపోవడం గమనార్హం.

టీఎస్ఆర్జేసీ దరఖాస్తుల గడువు 31కి పెంపు

హైదరాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ) : 2024 -25 విద్యాసంవత్సరంలో 35 గురుకుల జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈ నెల 31 వరకు పొడిగించినట్టు తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ (టీఎస్ఆర్జేసీ) కార్యదర్శి సీహెచ్ రమణకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు https://tsrjdc.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు 60వేలకు పైగా దరఖాస్తులొచ్చాయని పేర్కొన్నారు.

వెయిటింగ్ జాబితా లేదు

- అభ్యర్థులు జాయిన్‌కాని ఖాళీలను క్యాలీఫార్వర్డ్ చేస్తం
- తరువాతి వచ్చే నోటిఫికేషన్‌లో నింపుతాం
- రూ.200 పే చేస్తే అర్హులకు మార్కుల మెమో
- పారదర్శకత పాటిస్తూ పోస్టులను భర్తీ చేశాం
- ట్రిబ్ చైర్మన్ ఆయేషా మస్రత్ ఖానం వెల్లడి

హైదరాబాద్, మార్చి15 (నమస్తే తెలంగాణ): గురుకుల నియామకాల్లో వెయిటింగ్ లిస్టు విధానం లేదని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) చైర్మన్ ఆయేషా మస్రత్ ఖానం శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టంచేశారు. భర్తీ కాని, అభ్యర్థులు జాయిన్ కాకపోవడం వల్ల ఏర్పడే ఖాళీలను క్యారీఫార్వర్డ్ చేసి రాబోయే నోటిఫికేషన్ ద్వారా నింపుతామని తేల్చిచెప్పారు. గురుకుల పోస్టుల భర్తీ విధానంపై ఆరోపణలు వెల్లువెత్తున్న నేపథ్యంలో ట్రిబ్ చైర్మన్ స్పందించారు. ఆరోపణలను ఆ ప్రకటనలో కొట్టిపడేశారు. గురుకుల బోర్డు ద్వారా చేపట్టిన నియామకాలు 100శాతం పారదర్శకంగా, నిబద్ధతతో కొనసాగాయని తెలిపారు. వివిధ మాధ్యమాల్లో వస్తున్న వార్తలు అభ్యర్థులను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొన్నారు. అవకతవకలకు తావు లేకుండా డీఎల్, జేఎల్ ఫలితాలను ఇచ్చామని స్పష్టంచేశారు. డీఎల్, జేఎల్ 1:2 లిస్టును ఫిబ్రవరి 15,16వ తేదీల్లో ప్రకటించామని, డెమోలను ఫిబ్రవరి19 నుంచి 22వరకు నిర్వహించామని వివరించారు. ఫిబ్రవరి 28న డీఎల్, 29న జేఎల్ ఫలితాలను వెల్లడించామని చెప్పారు. అనుమానాలకు తావివ్వకుండానే మార్చి 4న అభ్యర్థులకు నియామక పత్రాలను అందించామని పేర్కొన్నారు. నిబంధనల మేరకు అన్ని రిజర్వేషన్లు పాటిస్తూ, మధ్యవర్తులను పైరవీకారులకు అవకాశం ఇవ్వకుండా, పారదర్శకంగా, అభ్యర్థులకు ఏవిధమైన ఇబ్బంది కలగకుండా నియామకాల ప్రక్రియ మొదలుపెట్టి అతి తక్కువ కాలంలోనే ఫలితాలను ప్రకటించామని వెల్లడించారు.

అర్హులైన అభ్యర్థులకు మార్కుల మెమో

నోటిఫికేషన్‌లోని పేరా 11 (ఏ) ప్రకారం మార్కుల మెమోలను నెల రోజుల తర్వాత నుంచి 90 రోజుల వరకు ట్రిబ్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని స్పష్టంచేశారు. ఆన్‌లైన్ రూ.200 పే చేస్తే, అదీ అర్హులైన అభ్యర్థులకు మాత్రమే మార్కుల మెమో అందజేస్తామని తెలిపారు. డెమో నిబంధనలను పాటించామని, అభ్యర్థులకు వైట్ బోర్డులు, మార్కర్ పెన్నులు, డెమోకు అవసరమైన వాటిని ప్రతి బోర్డులో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఏ బోర్డులో ఎవరు ఉంటారనే విషయాన్ని, ఏ అభ్యర్థులు ఏ బోర్డుకు వెళ్తారనే అంశాన్ని చివరి నిమిషంలోనే నిర్ణయించడంతోపాటు, అభ్యర్థుల వ్యక్తిగత వివరాలను తెలపకుండా కేవలం హాల్‌టికెట్ల నంబర్లను మాత్రమే బోర్డుకు అందించామని వివరించారు.

వాతావరణ మార్పులపై జర్నలిస్టులకు శిక్షణ ఇస్తాం

- క్లైమేట్ ఛేంజ్ వర్క్‌షాప్ ముగింపు సభలో మీడియా అకాడమీ చైర్మన్

హైదరాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ): జర్నలిస్టుల కోసం మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ తరగతుల్లో ఇకపై 'వాతావరణ మార్పులు' అంశాన్ని కూడా చేర్చుతామని మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బషీర్‌బాగ్‌లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన 'వాతావరణ మార్పులు- జర్నలిస్టులకు శిక్షణ' వర్క్‌షాప్ శుక్రవారం ముగిసింది. యూఎస్ కాన్సులేట్ జనరల్ హైదరాబాద్, వ్యూస్ ఇండియా ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే రుతువుల క్రమం మారిపోయిందని, ఇలాంటి వాతావరణ మార్పుల ప్రభావాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఇందులో జర్నలిస్టులే ముఖ్య పాత్ర పోషించాలని, ఈ వర్క్‌షాప్‌లో శిక్షణ పొందిన పాత్రికేయులు ఈ అంశాలను క్షేత్ర స్థాయికి తీసుకెళ్లాలని కోరారు. యూఎస్ కాన్సులేట్ జనరల్ సీపీఆర్వో అలెగ్జాండర్ మెక్‌లార్సన్ మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసేందుకు పాత్రికేయులు తమవంతు కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రింట్, టీవీ, డిజిటల్ మీడియా విభాగాల్లో పర్యావరణ మార్పులపై కథనాలు రాసిన పాత్రికేయులకు 'ఉత్తమ క్లైమేట్ జర్నలిస్ట్' అవార్డులను అందజేసింది. ప్రింట్ విభాగంలో నమస్తే తెలంగాణ స్టేట్ బ్యూరో డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ కాసాని మహేందర్ రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యూస్ ఈడీ భీమారావు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, సీనియర్ పాత్రికేయులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'నమస్తే తెలంగాణ' స్టేట్ బ్యూరో మహేందర్‌రెడ్డికి ఉత్తమ క్లైమేట్ జర్నలిస్ట్ అవార్డు అందజేస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా) PUB/0270

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున వరుసగా CE/C-V/SC & CE/C/ P& Sy./SC కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ద.మ.రైల్వే, సికింద్రాబాద్ వారు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.1 **NIT No. EPC-04-CAO-C-SC-2024. తేది: 13.03.2024, పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ : మహారాష్ట్ర రాష్ట్రంలో దక్షిణ మధ్య రైల్వే యొక్క పర్భని-పర్లి డబ్లింగ్ ప్రాజెక్ట్‌కు సంబంధించి విద్యుదీకరణ & సిగ్నలింగ్ పనులు కలుపుకుని పర్భని నుండి పర్లి స్టేషన్ల మధ్య (58.06Kms) (Km 292.075 నుండి Km 298.85=6.775Km వరకు గంగాఖేడ్ యార్డ్ మినహా) ట్రాక్ డబ్లింగ్ కొరకు ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (EPC) కాంట్రాక్ట్ అగ్రిమెంట్. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 560,33,38,304.20, **బయానా:** రూ. 2,00,00,000.00, **పూర్తి చేయు కాలం:** 30 (ముప్పై) నెలలు, **తెరుచు తేది:** 20.06.2024 న 15.00 గం.కు.

క్ర.సం.2 **NIT No. EPC-05-CAO-C-SC-2024. తేది: 13.03.2024, పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ - దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్ డివిజన్‌లో అమ్లఖుర్ద్-అకోట్ సెక్షన్ (ఫేజ్-III)కి సంబంధించి తుకాయ్‌తడ్ (మినహా) నుండి ఖన్గర్ కలాన్ (కలుపుకుని) స్టేషన్ల వరకు (అనగా Km: 634.260 నుండి Km 652.700-18.44 Km) ట్రాక్ గేజ్ మార్పిడి (MG నుండి BG) కొరకు ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (EPC) కాంట్రాక్ట్. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 455,95,35,945.11, **బయానా:** రూ. 2,00,00,000.00, **పూర్తి చేయు కాలం:** 18 (పద్దెనిమిది) నెలలు, **తెరుచు తేది:** 06.06.2024 న 15.00 గం.కు.

క్ర.సం.3 **NIT No. EPC-06-CAO-C-SC-2024. తేది: 13.03.2024, పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ - తెలంగాణ రాష్ట్రంలో మనోహరాబాద్-కొత్తపల్లి కొత్త BG లైన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రతిపాదిత సిరిసిల్ల (కలుపుకుని) & ప్రతిపాదిత వేములవాడ (కలుపుకుని) స్టేషన్ల మధ్య (i) చైనేజ్ 106800.00m (Km. 106.800) మరియు చైనేజ్ 111650.00m (Km. 111.650) [4.85Km) & (ii) చైనేజ్ 114450.00m (Km. 114.450) మరియు చైనేజ్ 120300.00m (Km. 120.30) (5.85Km) మధ్య కొత్త BG లైన్ సెక్షన్ల నిర్మాణం కొరకు ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (EPC) కాంట్రాక్ట్. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 296,37,90,782.70, **బయానా:** రూ. 1,48,19,000.00, **పూర్తి చేయు కాలం:** 18 (పద్దెనిమిది) నెలలు, **తెరుచు తేది:** 24.06.2024 న 15.00 గం.కు.

i) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **https://ireps.gov.in**కు లాగిన్ కాగలరు. ii) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి. iii) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీ చెయ్యబడును) కొరకు గమనించగలరు.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/కన్‌స్ట్రక్షన్/సికింద్రాబాద్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా) PUB/0271

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.1, NIT No.: **టెండరు నం.** E29CTrDSC_14_2023_24, తేది: 14.02.2024, **పని పేరు:** టెండరు నం. E29CTrDSC_14_2023_24, తేది: 14.03.2024, దక్షిణ మధ్య రైల్వేలోని గుంటూరు డివిజన్‌లో తెనాలి-గుంటూరు-కృష్ణా కెనాల్ సెక్షన్ (డబుల్ లైన్)లో ఫీడర్ మరియు ఎర్థింగ్ పనులుతో ప్రస్తుతమున్న 1x25KV సిస్టమ్‌ను 2x25KV AT ఫీడింగ్‌కు OHE స్థాయి పెంపుదల యొక్క రూపకల్పన, సరఫరా, స్థాపన, పరీక్షించుట & పనిచేయించుట. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 27,42,11,398.06, **బయానా/బిడ్ సెక్యూరిటీ :** రూ. 15,21,100, **డాక్యుమెంట్ ధర:** ఆన్‌లైన్ టెండరు డాక్యుమెంట్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. **పూర్తిచేయు కాలం:** 9 నెలలు, **బిడ్డింగ్ విధానం:** రెండు ప్యాకెట్ విధానం, **ముగింపు తేది:** 15.04.2024న 15.00 గం.

క్ర.సం.2, **NIT No.: టెండరు నం.** E29CTrDSC_15_2023_24, తేది: 14.03.2024, **పని పేరు:** టెండరు నం. E29CTrDSC_15_2023_24, తేది: 14.03.2024, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని GTL డివిజన్‌లో RU-CEN & RU-TCNR సెక్షన్ మధ్య ప్రతిపాదిత బైపాస్ లైన్ కొరకు 25 KV, 50 HZ సింగిల్ ఫేజ్ a.c. ట్రాక్షన్ ఓవర్‌హెడ్ ఎక్విప్‌మెంట్‌ను 65 చ.మి.మీ కేటనరీ మరియు 107/150 చ.మి.మీ. HDG కాపర్ కాంటాక్ట్ వైర్, LT సప్లయి ట్రాన్స్‌ఫార్మర్‌తో రూపకల్పన, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 5,06,82,686.65, **బయానా/బిడ్ సెక్యూరిటీ :** రూ. 4,03,400, **డాక్యుమెంట్ ధర:** ఆన్‌లైన్ టెండరు డాక్యుమెంట్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. **పూర్తి చేయు కాలం:** 8 నెలలు, **బిడ్డింగ్ విధానం:** సింగిల్ ప్యాకెట్ విధానం, ముగింపు తేది: 15.04.2024న 15.00 గం.

క్ర.సం.3 **NIT No.** Tender No. E29CTrDSC_16_ 2023-24, తేది: 14.03.2024. **పని పేరు:** Tender No. E29CTrDSC_16_ 2023-24, తేది: 14.03.2024. **పని పేరు:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో GTL డివిజన్‌లో కృష్ణా యార్డ్‌లో KSN-DKC BG లైన్ మరియు ప్రస్తుతమున్న కామన్ లూప్‌లైన్ మధ్య ట్రాక్ ప్రతిపాదిత కనెక్షన్ చూపిస్తూ రివైజ్డ్ కృష్ణా యార్డ్ అరేంజ్‌మెంట్లు, 25KV, 50HZ సింగిల్ ఫేజ్ a.c. ట్రాక్షన్ ఓవర్‌హెడ్ ఎక్విప్‌మెంట్‌ను 65 చ.మి.మీ. కేటనరీ మరియు 107 చ.మి.మీ. HDG కాపర్ కాంటాక్ట్ వైర్, LT సప్లయి ట్రాన్స్‌ఫార్మర్ స్టేషన్లతో రూపకల్పన, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పనిచేయించుట. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 3,01,17,490/-, **బయానా:** రూ. 300600.00/-, **డాక్యుమెంట్ ధర:** లేదు, **పూర్తి చేయు కాలం:** 06(నెలలు), **ముగింపు తేది:** 08.04.2024న 15.00 గం.

1. బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **http://ireps.gov.in**కు లాగిన్ కాగలరు.

2. బయానా డిపాజిట్ మరియు టెండరు డాక్యుమెంట్ ధరను IREPSలో ఆన్‌లైన్‌లో లభించే నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే ఫెసిలిటీస్ ద్వారా మాత్రమే చెల్లించాలి.

3. టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను ర